# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
### (తెలుగు మాధ్యమం)
### పార్టు - ఎ & బి

తరగతి : 9 (గరిష్ఠమార్కులు : 40) సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు మరియు 33 ప్రశ్నలు ఉంటాయి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యేక బుక్‌లెట్‌లో మాత్రమే రాయాలి.
3. విభాగము - III నందు అంతర్గత ఎంపిక ఉంటుంది.
4. సమాధానాలు స్పష్టంగా వ్రాయవలెను.
5. సమాధానపత్రానికి పార్టు - బిని జతచేసి ఇవ్వవలసి ఉంటుంది.

మార్కులు : 30 పార్ట్ - ఎ సమయం : 2 గం॥

## SECTION - I

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 4 x 1 = 4

1. ఖండచలన సిద్ధాంతాన్ని పరిచయం చేసినవారు ఎవరు?
2. అవపాతము అనగానేమి?
3. వాతావరణ కాలుష్యానికి ఒక కారణాన్ని రాయండి.
4. మీ ప్రాంతంలో మీరు గమనించిన అడవులలో పెరిగే చెట్ల పేర్లు కొన్నింటిని రాయండి.

## SECTION - II

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5 x 2 = 10

5. సహజ ఆవరణముల పేర్లను రాయండి.
6. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు రాయండి.


| జలపాతము | ఎత్తు మీ.లలో | ఏ నది మీద ఉన్నది | ఏ దేశంలో ఉంది |
|---|---|---|---|
| ఏంజిల్ | 979 | చురన్ | వెనుజులా |
| తుగేలా | 947 | తుగేల | దక్షిణాఫ్రికా |
| జోగ్ లేదా జెర్సొప్పా | 253 | శరావతి | ఇండియా |

అ) ఇండియాలో ఉన్న జలపాతం పేరు ఏమిటి?

ఆ) ప్రపంచంలో ఎత్తైన జలపాతం ఏది?

[ Turn Over

7. ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఏ విధంగా కారణమౌవుతుంది.
8. క్రింద ఇవ్వబడిన పటాన్ని విశ్లేషించండి.




పీడన మండలాలు - భ్రమణ పవనాలు

9. భూమిని రక్షించడానికి ఏవైనా రెండు సూచనలు ఇవ్వండి.

## SECTION – III

**గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ఏదైనా ఒక దానిని ఎంపిక చేసుకోగలరు.**

**3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.** **4 x 4 = 16**

10. a) భూమి అంతర నిర్మాణాన్ని వివరించండి.

**(లేదా)**

b) మూడవ శ్రేణి భూస్వరూపాలను వివరించండి.

11. a) భూమి మీద అధికశాతం జీవులు నీటిలో ఉన్నాయి. నీటిలో ఉన్న అన్ని జీవాలను గుర్తించే ప్రక్రియను మానవులు ఇంకా పూర్తి చేయలేదు. పురాతన కాలం నుంచి మానవులు తమ ఆహారం కోసం జీవనోపాధికోసం సముద్రాలపై ఆధారపడేవారు. మహాసముద్రాల వలన కలిగే ప్రయోజనాలపై వ్యాఖ్యానించండి.

**(లేదా)**

[ Contd... 3rd

b) ప్రవహిస్తున్న నీటికి, గాలికి ఎంతో శక్తి ఉంటుంది. అవి రాళ్ళను నిదానంగా కరిగించి వేస్తుంది. మట్టిపై పొరలను తొలగించి వేస్తుంది. వాన, నది, ప్రవహిస్తున్న భూగర్భజలం, సముద్ర అలలు, హిమనీనదులు వంటి అనేక రూపాలలో నీళ్ళు ప్రభావం చూపుతాయి. గాలి కూడా స్థిరమైన గాలులు, ఈదురుగాలులు తుఫాను గాలులు వంటి అనేక రూపాలను తీసుకుంటుంది. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని క్రమక్షయం అంటారు.

పై పేరాను చదివి వ్యాఖ్యానించండి.

12. a) కింది పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

| పొర | ఎత్తు | అంశాలు | గుణాలు |
|---|---|---|---|
| ట్రోపోస్ఫియర్ | అన్నిటికంటే కింద ఉన్నపొర 8కి.మీ – 18కి.మీ వరకు ఉంది | 75% వాయువులతో నిండి ఉంది. తేమ అంతా ఈ పొరలలోనే ఉంటుంది. | శీతోష్ణస్థితులు, వర్షపాతం, ద్రవీభవనం, వంటి అంశాలన్నీ ఈ పొరలో సంభవిస్తాయి. |
| స్ట్రాటోస్ఫియర్ | 18కి.మీ – 50కి.మీ | ఓజోన్ పొరను కలిగి ఉంది. | జెట్ విమానాలు ఎగరడానికి అనువైనది. |
| మెసోస్ఫియర్ | 50కి.మీ–80కి.మీ. | వాయువులు ఉండవు. | ఉల్కలు ఆ పొరలోకి ప్రవేశించగానే కాలిపోతాయి. |
| థర్మోఆవరణం | 80కి.మీ – 400కి.మీ. | అయాన్లు అనే విద్యుదావేశ కణాలను కలిగి ఉంటుంది. అయనో ఆవరణం అని కూడా అంటారు. | రేడియో తరంగాలను భూమికి పరావర్తనం చేస్తాయి. |
| ఎక్సో ఆవరణం | అన్నింటికంటే పైన ఉండే పొర | - | చాలా తక్కువ తెలుసు |

అ) 'అయాన్ల'ను కలిగి ఉండే ఆవరణం ఏది?

ఆ) మేఘాలు లేకుండా జెట్ విమానాల ప్రయాణానికి అనువైన పొర ఏది?

ఇ) మెసో ఆవరణం ఎక్కడ వరకు విస్తరించి ఉంది?

ఈ) అన్నింటి కంటే కింద ఉన్న పొర ఏది?

**(లేదా)**

b) కింది పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

| అడవుల రకం | విస్తరించిన దేశాలు | పెరిగే వృక్షాలు | నివసించే జంతువులు |
|---|---|---|---|
| ఉష్ణమండల సతత హరిత అడవులు | భూమధ్యరేఖాప్రాంతం | రోజ్‌ఉడ్ ఎబోని మహాగని | విషపూరిత సర్పాలు, కోతులు, పులులు |
| ఉష్ణమండల ఆకురాల్చే అడవులు | ఋతుపవన అడవులు, ఇండియా, ఉత్తర ఆస్ట్రేలియా, మధ్య అమెరికా | సాల్, టేకు, వేప, శీషం | పులులు, సింహాలు, ఏనుగులు, కొండముచ్చులు |
| సమశీతోష్ణ సతత హరిత అడవులు | ఆగ్నేయ అమెరికా, దక్షిణచైనా, ఆగ్నేయ బ్రెజిల్ | ఓక్, పైన్, నీలగిరి | నక్క, తోడేలు, పులులు |
| సమశీతోష్ణ ఆకురాల్చే అడవులు | ఈశాన్య అమెరికా, చైనా, న్యూజిలాండ్, చిలీ | ఓక్, యాష్, బిర్చ్ | జింక, నక్క, తోడేలు |
| మధ్యధరా అడవులు | అమెరికాలోని కాలిఫోర్నియా, నై.ఆఫ్రికా, ఆస్ట్రేలియా | అంజూరా, ఆలివ్, ద్రాక్ష | అడవి జంతువులు అంతగా లేవు. |

అ) భూ మధ్య రేఖా ప్రాంతంలో పెరిగే అడవులు ఏవి?

ఆ) సమశీతోష్ణమండల సతత హరితారణ్యాలు ఏఏ దేశాలలో ఉన్నాయి?

ఇ) ఋతుపవనమండలంలో పెరిగే అడవులు ఏవి?

ఈ) నిమ్మజాతి చెట్లకు ప్రసిద్ధి చెందిన అడవులు ఏవి?

13. ఇవ్వబడిన ప్రపంచ పటంలో ఈ కింది వాటిని గుర్తించండి.

a) అ) ఇండియా ఆ) ఇంగ్లాండ్ ఇ) అమెరికా సంయుక్తరాష్ట్రాలు ఈ) జపాన్

**(లేదా)**

b) అ) రష్యా ఆ) జర్మనీ ఇ) ఫ్రాన్స్ ఈ) వెనుజులా

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
(తెలుగు మీడియం)

పార్టు - బి

తరగతి : 9 ] (మార్కులు:10) [ సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణం | AS1 16M | | | | | AS2 4 M | AS3 6 M | | AS4 4 M | | | AS5 6 M | | AS6 4 M | | | మొత్తం 40 | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్యలు | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 6 | 12 | 4 | 7 | 30-31 | 8 | 13 | 3 | 9 | 32-33 | 33 | |
| కేటాయించిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : ..............

గమనిక :- 1) ప్రతి ప్రశ్నకు నాలుగు బహుళైచ్ఛిక సమాధానాలు **A, B, C, D** లను సరైన దానిని బ్రాకెట్లలో ఉంచండి.

2) కొట్టివేత సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

3) అన్ని ప్రశ్నలకు సమానమైన మార్కులు.

### విభాగం - IV

$20 \times ½ = 10$

గమనిక :- 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

2) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

14. జలచక్రంలోని కొన్ని దశలను ఇవ్వడం జరిగింది. [ ]

1. ద్రవీభవనం 2. భాష్పీభవనం 3. అవపాతం 4. ఉపరితలప్రవాహం

జలచక్ర ప్రక్రియలో వరుస క్రమంలో ఉంచండి.

A) 1-2-3-4 B) 1-3-2-4 C) 2-1-3-4 D) 2-3-1-4

15. ఈ కింది వాక్యాలలో నక్షత్రాలకు సంబంధించి సరైన దానిని గుర్తించండి [ ]

A) నక్షత్రాలన్నీ ఒకే పరిమాణంలో ఉంటాయి.

B) ప్రతిరోజు నక్షత్రాలు ఒకే చోట కనిపిస్తాయి.

C) నక్షత్రాలు లక్షల సంవత్సరాలు ఉంటాయి.

D) నక్షత్రాలన్నీ సౌరకుటుంబంలో భాగాలు

[ Turn Over

16. ఉత్తర ధృవం నుండి దక్షిణ ధృవం వరకు భూమధ్యరేఖ కాకుండా ఎన్ని అక్షాంశాలు [ ]

A) 90 B) 100 C) 120 D) 180

17. మహా సముద్రాలు - ఖండాలు ఏ శ్రేణి భూస్వరూపాల కిందకు వస్తాయి. [ ]

A) మొదటి B) ద్వితీయా C) తృతీయ D) ఏదీకాదు

18. రేఖాంశాలకు సంబంధించి సరైన దానిని ఎంపిక చేయండి. [ ]

1. రేఖాంశాలు అర్థ వృత్తాలు 2. రేఖాంశాలు మొత్తం 360

A) 1 మాత్రమే B) 1 & 2 C) రెండూ తప్పు D) 2 మాత్రమే

19. ఇసుక దిబ్బలు ఏ ప్రక్రియ వలన ఏర్పడతాయి [ ]

A) హిమానీనదాలు B) పవనాలు

C) తరంగాలు D) నదులు

20. ఈ కింది వానిలో సరికాని దానిని గుర్తించండి. [ ]

A) భూమి మీద 97.25% మంచి నీరు ఉంది.

B) ఆసియాను ఒషేనియాను పసిఫిక్‌మహాసముద్రం వేరు చేస్తున్నది

C) ఖండతీరపు అంచులలో మత్స్యసంపద ఎక్కువగా ఉంటుంది.

D) చాలెంజర్ లేదా మెరియానా అఖాతం పసిఫిక్ సముద్రంలో ఉంది.

21. సహజ వనరుల దోపిడీ ఈ విధంగా జరుగుతుంది. [ ]

A) పారిశ్రామికీకరణ B) జనాభా పెరుగుదల

C) పట్టణీకరణ D) పైవన్నీ

22. హిమాలయాలలో అధికంగా కనిపించే వృక్షాలు [ ]

A) కోనిఫెరస్ B) ఎర్రచందనం C) టేకు D) యూకలిప్టస్

23. భిన్నమైనదానిని గుర్తించండి [ ]

A) కోనిఫెరస్ B) ప్ర్యూనా C) లూ D) పాంపెరో

24. సంవహన వర్షపాతం సాధారణంగా జరిగే కాలం [ ]

A) వర్షాకాలం B) శీతాకాలం C) వేసవికాలం D) వసంతకాలం

[ Contd... 3rd

25. గాలి చాలా నిదానంగా వీచి, అహ్లాదంగా ఉంటే దానిని ఏమంటారు. [ ]

A) ఈదురుగాలి B) సమీరం

C) పెనుగాలి D) తుఫాను

26. పశ్చిమ పవనాలు _______ పవనాలకు చెందినవి [ ]

A) ప్రపంచ B) రుతు C) తుఫానులు D) స్థానిక పవనాలు

27. కాలాలు ఏర్పడడానికి ఈ కింది వానిలో సరైనది ఏది [ ]

A) భూభ్రమణం B) చంద్రుడు భూమి చుట్టూ తిరగడం

C) భూ పరిభ్రమణం D) భూ అక్షం వంగి ఉండి పరిభ్రమించడం

28. మానవులు నివశించే పొర ఏది [ ]

A) భూపటలము B) భూప్రావారము C) లోపలి కేంద్రభాగం D) బయటకేంద్రభాగం

29. వాతావరణంలో ఆక్సిజన్ శాతం [ ]

A) 78% B) 21% C) 1% D) 25%

30. గాలిలో 100% సాపేక్ష ఆర్ద్రత ఉంటే దానిని ఏమంటారు [ ]

A) మంచు బిందువు B) సంతృప్తిస్థాయి

C) ఆర్ద్రత D) అవపాతం

31. భారతదేశం వైపు వీచే నైరుతి ఋతు పవనాలపై ప్రభావం చూపేది ఏది? [ ]

A) ఎల్-నినో B) లా-నినో C) రెండూనూ D) ఏదీకాదు

32. ఓజోన్ పొర ప్రాముఖ్యత ఏమిటి? [ ]

A) అతినీలలోహిత కిరణాల నుండి కాపాడుతుంది

B) పంటదిగుబడిని పెంచుతుంది

C) భూమి వేడెక్కడాన్ని పెంచుతుంది

D) వాయు ప్రవాహాలను నియంత్రిస్తుంది.

33. గాలిలో ఆక్సిజన్ 78% ఉంటే ఏమవుతుంది. [ ]

1. మంటలు త్వరగా వ్యాపిస్తాయి.

2. అడవులకు మంటలు వ్యాపిస్తాయి. అవి అంతరించిపోతాయి.

A) 1మాత్రమే B) 2మాత్రమే C) రెండూసరికాదు D) రెండూసరైనవి.

